

ఇంటిముందు సైకిల్ ఆపిన చప్పుడు వినగానే ఇంట్లో నుండి గుమ్మంలోకి రివ్వున దూసుకొచ్చింది నా శ్రీమతి. ఆవేశం, కళ్ళలో మెరుపు చూస్తే సంతోష కరమైన వార్తేదో నాచెవిలో వేయటానికి ఎంత సేపట్నుంచో అదేపనిగా ఎదురు చూస్తూ వుందని తెలుసుకోవటం కష్టంగాదు. రోడ్డు నుండి రొమ్ములెత్తు ఎగువనుండే వసారాలోకి మెట్లమీదుగా సైకిల్ ఎత్తి పెట్టడంలో నాకు సాయంప ట్టింది. ఆ సహాయం నా భారం తగ్గించటానికి మల్లే లేదు. ఒంటరిగా సైకిల్ ఎత్తటానికి సాధారణంగా నేను తీసుకునే సమయం వరకు ఆమెలో ఉక్కిరిబి క్కిరి అవుతున్న వార్త ఆగేట్లు కనిపించలేదు. ఆమె ఆందోళన చూసినప్పటి నుం డి ఆవార్త వినాలనే కుతూహలం నాలో గూడా కలిగింది. కానీ, కబుర్లలో మరిచిపోయి సైకిల్ క్రిందనే వదిలేస్తే మా

# ఎం.వి.రమణారెడ్డి కథ

# ఇరుకు సందు

ఇరుకుసందులో ఏ ఎడ్ల బండి గు ద్దినా రిపేరు ఖర్చులు ఘనంగా చేయ దుర్తాయి.

ఆమె సంతోషానికి కార ం నాకు తెలీదుగాని నా భయానికి కారణ నాకు తెలుసు. మా ఇంటి ముందు వె ్ళ రోడ్డు కాస్తా ఇరుకైనదే గాని దాని ప్రా ము ఖ్యత చిన్నది గాదు. మా టౌనుకుం కే రెండు (విశాలమైన?) రహదారులను ా టిగా కలిపే మొక్క మార్గం మాది. మ రోడ్డుకు సమాంతరంగా ఇటు అటు న రికొన్ని అలాటి రోడ్లువున్నా అవి మరీ చిన్నవి - కాలి బాట కంటే కాస్త ష ా లంగా వుంటాయి. రెండు పొంకెద్దు ు డ్లు వొక దాన్నొకి దాటి పోలేవు. మా వీ కొంచెం మెరుగు కొంచెం కష్టపడితే రెం ు లారీలు దాటుకోగలవు. అలాటి సం ఘ ఎన తటస్థించినప్పుడు వీధి అరుగులు, ముంగిలి మెట్లు నలుసుకు పోతుం టా ు. అటు వంటి విపత్తులో నా సైకిల్ చి ్కితే చేతి కి రాదు.

"ఎదురుగా వుండే ఖాళీజా ా ఎవరో కొన్నారట! త్వరలో ఇల్లుకూ ా కట్టేస్తారట!" - అదీ మా శ్రీమతి ఆనందానికి కారణం. ఆ వార్త నాలో ఏ వి ార మూ కలిగించక పోవటంతోన ఆమె ఉత్సాహం నీరు గారి పోయింది. కాఫీ త ూ రుచే యటానికి గాబోలు వంటింట్లో మూరింది. అంతసేపూ ఎక్కడ పొంచి వుండిందో ఏమో , మా పక్కింటి పిన్ని గ రు " ఇక నే వస్తానమ్మా సుశీలా!" అంటూ నిర్లిప్తంగా ముఖంబెట్టి మా ఇంట్లో మండ వీధిలోకి దిగిపోయింది. మ పోనిష్నువు నె రాలించక పోయివుంటే గజేంద్రుని ము ం ఎలా వుండేదో ఆమెను చూస్తేతెలిసి పోతుంది. ఆ వార్త మా ఇరుగుపొరుగ ఆడంగుల్లో పెద్ద సంచలనం కలిగించి ంీ, దాన్ని నిర్లక్ష్యం చేయడం నొవ్వరికీ వచ దని ఆమె అభినయం ద్వారా నీ కర్థమైం .

ఆ సంచలనాత్మక ముపుజాగా మాయింటికి ఎట్టెఎదురుటేవుం ఓ ఇరవై మూ రల వెడల్పు, రెట్టింపు నిడివి ఆ మహాస్థలం యొక్క పరిమాణం ా వీధిలో స్థలం దొరకటం యజ్ఞంతో సమానం. టౌనుకు నాలుగు మైళ్ళ దూర లో వుండే పొలాలు గూడా ఇళ్ళ స్థలాలకు హాట్‌కేకుల్లా అమ్ముడు బోతున్నా నడి బొడ్డులో వుండే ఈ స్థలానికి ఇంతదాకా మోక్షం రాలేదు. దాయాదుల ఆస్తి తగాదాల్లో కోర్టు పాలై కొనే దిక్కులేక ఇంత కాలం ఈసురోమని నిలిచి పో యింది.

అనాథగా మిగిలిపోయిన స్థలం గాబట్టి ఆ వీధి వాళ్ళంతా దాన్ని ఇష్టంవచ్చినట్లు అనుభవిస్తున్నారు. ఇరువైపులా వుండే ఇళ్ళకు అది పెంటదిబ్బ. (ఏ దురింటి వాళ్ళంగాబట్టి మాక్గూడా) చిన్న పిల్లలకు, వసతిలేని ఇళ్ళలో కాపురంజేసే ఆడవారికి అది మరుగుదొడ్డి. పిల్లలకు గోలీ కాయలాడుకునే ఆటస్థలం. మా వీధికి సమాంతరంగా ఆవలివైపు నడిచే సందుకు షార్ట్ కట్ రస్తా ఇలా రకరకాలుగా దాన్ని లోకులు సద్వినియోగం చేస్తున్నారు.

ఆ స్థలంలో ఓ మూల మొండిబారిన చింత చెట్టొకటుంది. నిలువునా తొర్రబడి పెరుగుదల ఆగిపోయింది. పగలు చూస్తే ఏమీ అనిపించదు గాని రాత్రి వేళ దాన్ని చూస్తే జడుసుకుంటారు. దాన్ని కొమ్మల తీరులో భయంకరమైన ఆకారాలు కనిపిస్తాయి. చందమామలో కనిపించే రాక్షసుల వంటి రెండు ఆ కారాలు వొకదాంతో వొకటి ముష్టియుద్ధం చేస్తున్నట్లుటుంది. ఒకటి వెల్లకి ల పడి ఎదిరిస్తున్నట్లుగా రెండవది మీదకూర్చుని పొడుస్తున్నట్లు, మరో వైపు జుత్తువిరబోసుకున్న ఆడమనిషి ఆకాశంవైపు చూస్తూ ఆక్రందిస్తు న్నట్లు అగుపిస్తుంది. దాని దురదృష్టంకొద్దీ అది మా వీధి ఆడంగుల కం టబడి దయ్యపు చెట్టుగా పేరు తెచ్చుకుందిగాని మైకేలాంజిలో వంటి కళాత్మక హృదయానికి కనిపించి వుంటే ఆ చింతచెట్టులో ఎంత చరిత్ర పుట్టేదో ఆ దె య్యపు మాను భయానికి తోడులేకుండా ఆడవాళ్లు రాత్రి వేళ వీధిలోకి అ డుగుబెట్టరు.

దూరంగా ఉన్న వారికే దడపుట్టించే చెట్టును ఎదురుగా వుంచుకొని ప్రతిరాత్రి గడుపుతున్నామంటే మా గుండె నిబ్బరం ఎలాటిదో మీకు అర్థమై వుంటుంది. దాన్ని అదేపనిగా చూస్తూ కూర్చునే తీరిక, ఓపిక నాకైతే లేవు. దానివైపు చూడటమంటే సుశీలకు చచ్చేంత భయం. రాత్రి వేళ తిరిగొచ్చే పసారాలోకుర్చోదు. సరికదా ఆ వైపుండే తలుపులు, కిటికీలు గూడా తెరిచి వుంచదు. చెట్టు దగ్గరికి వెళ్లిన వాళ్లను దాని దయ్యాలు హింసించాయో లేదో తెలీదుగాని అవి వాళ్లలో దూరి దౌర్జన్యం చేసినట్లు ఇంతవరకు దా ఖలాలు లేవని ఎంత జెప్పినా ఆమె వొప్పుకోదు.

"ఈ కబుర్లెందుకు మీరు ఇంటిపట్టునే వుంటే ఈ బాధ తీరుతుంది గదా అం టుంది నన్ను ఇరకాటంలో పెడుతుంది.

మా మధ్య ఈ తగాదా మొదలై ఆరు నెల్లయింది. అది వరకు నాన్న పోయారు. చెల్లికి ఎం.ఎల్‌లో సీటు దొరికి తిరుపతి వెళ్ళిపోయింది. కొంతకాలం ఇరుగు పొరుగు ఆడవాళ్లు తోడుకూర్చున్నారు. వారు మాత్రం ఎంతకాలం కూ ర్చుంటారు ఇది ఒకపూటదా, వొకపోటేదా ఎవరి కుటుంబాలు వారికి వుండనే వుండె.

ఒకవైపుఆలోచిస్తూమరోవైపుకళ్ళకు వెళ్ళేందుకు తయారౌతున్నారు. త లదువ్వుకుటుండగా సుశీల కాఫీ పట్టుకొచ్చి టేబుల్ మీదుంచి నిశ్శబ్దంగా తిరిగి పోయింది. చేయిబట్టుకొని ఆపాను. ఈ మధ్యకాలంలో నిరుత్సాహం వి షాదంగా ఎప్పుడు పరిణామం చెందిందో తెలీదుగాని, దాని ఛాయలు స్పష్టంగా ఆమె ముఖంమీద కనిపిస్తున్నాయి.

కదిలిస్తే నీళ్ళు దూకేట్లున్నాయి. ఆడవాళ్ల నోటికే కంటికీ అవినాభావ సంబధం నోటినుండి మాట బయటికొచ్చే అవకాశం కల్పించక పోతే అవి నీళ్లుగా మారి కంటి నుండి బయటికొస్తాయి. ఇంత డొంక తిరుగుడు గాకుండా నాటిని సహజమార్గ గుండా రానివ్వటమే మంచిదని తోచింది.

"బావా... ఆ స్థలం ఎవరట కొన్న ది" ఆమె చెప్పాలనుకున్న టాపిక్ ను జ్ఞాపకం చేసుకుంటూ నిదానంగా అడిగాను.

"ఎవరైతే మీ కెందుకులెండి. కొని అక్కడేం క్లబ్బులు కట్టరుగా" కరస్తుం దేమోనని వెనక్కు సర్దుకున్నాను. విసురుగా ఆమె వంటగదిలోకి వెళ్లిపోయింది.

కాఫీ పూర్తిచేసి ఖాళీగ్లాసుతో దగ్గరికెళ్లాను. పొయిమీది నుండి అన్నం దించి చేతులు తుడుచుకుంటోంది సుశీల. కలకంఠి చిరబురలాడుతుంటే క్లబ్బులో సిండికేట్ గెలవటం కష్టమంటారు. అనుభవజ్ఞులు. ఆమెను మెత్తబరచటానికి పథకాలు ఆలోచిస్తూ గడపలో నిలుచున్నాను. ఇంతకు ముందు అడిగిన ప్రశ్నే తిరిగి అడగటానికి సాహసం లేదు. మొదటిసారి అడిగినప్పుడే నా గొంతులో ఆమెకు ఎగతాళి స్ఫురించి ఉండాలి. అందుకే అంత దురుసుగా వెళ్లిపోయింది. ఇంకో టాపిక్ ఆమెకు వచ్చేట్టు లేదు. ఎదురుదాడికి సిద్ధంగా వుంది.

"కాఫీ చాలా బావుంది" జంకుతూ అన్నాను.

"క్లబ్బులో ఇంతకంటే మంచిది ఇస్తారనుకున్నాను". రెండో బాణం వదిలింది. నా క్లబ్బు అలవాటు ఈనాటి టార్గెట్.

మరి కొంతసేపు ఆగిపోయాను. సుశీల పొయిమీదికి మరో గిన్నె ఎక్కించి వేటినో ఉడ కేస్తాంది.

"నానీ గాడు కనిపించడేం" ఉత్సాహం తెచ్చిపెట్టుకుంటూ అడిగాను.

నానీగాడంటే మా నాలుగేళ్ళ ఏకైక సంతానం. ఇంట్లో వాడి అరాచకం భరించటం అసాధ్యమై చదువు పేరుమీద కొన్ని గంటలు బడిపంతులు మీద వాణ్ణి వదిలేస్తున్నాం. నా బాధకు కాస్సేపు విరామం ఇవ్వటం మినహా ఆ బడిపంతులు మీద మాకెలాటి ద్వేషమూ లేదు. ఇది వానిగాడు బడిలో వుండే సమయమని తెలుసు. వాడి పేరు మా ఆవిడ కోపాన్ని తగ్గిస్తుందనే ఆశతో వాడుకున్నా.


"పేకాటకు వాణ్ణి గూడా తీసుకెళ్తారా ఏం"

చిట్కాలు లాభంలేదని తేలిపోయింది. కలకంఠి కన్నీటివల్ల సిరికి నష్టంగాని ఆమె అలుకవల్ల గాదని సంభాళించుకొని క్లబ్బుకు బయలుదేరాను.

శనివారమంటే నాకు చాలా ఇష్టం. కొత్తపెళ్లికూతురును భర్తకు అప్పగించటానికి వెంటబెట్టుకొచ్చే అత్తలాటిటది. శనివారం వెనక పెళ్లికూతురు లాంటి ఆదివారం తలపుల్లో మెదలుతుంది. వారాలన్నీ ఒకదాని తరువాత మరొకటి వరుసగా వస్తాయని తెలిసినా శనివారం రాక పోతే ఆదివారం రాదన్నట్లు అనిపిస్తుంది. పరాయిదేశం వెళ్లి సొంతవూరు తిరిగొచ్చేటప్పుడు టీకో, టిఫన్లకో కొద్దిసేపు ఆగవలసిన జంక్షన్ వుంటే అది మన వూరిలాగే అనిపిస్తుంది. ఆ వాతావరణంలో మనసు తేలికౌతుంది. ఆ జంక్షన్ లాటిదే శనివారం గూడా.

శనివారం మహత్యాన్ని స్మరించుకుంటూ ఇంటిముందు సైకిల్ దిగే సరికి నీరసం తొందరపడి బొసిపోయినట్లు అనిపించింది. అనుకోకుండా నా చూపు ఖాళీ స్థలంమీద పడింది. చింతచెట్టు నేలమీద వొరిగి పోయి వుంది. నాలుగు నల్లటి ఆకారాలు దాని కొమ్మలను గొడ్డళ్లతో నరుకుతూంటే నరకంలో చిత్రవధ చేయించుకునే పాపిలాగా తల్లడిల్లిపోతూంది. వీధిలో వుండే కుర్రకారంతా చుట్టూనిలబడి వినోదిస్తున్నారు. మా నానీ గూడా వున్నాడు వాళ్లలో. నావైపు నవ్వుతూ చేయిచూపి మళ్లీ తన పరిశీలనలో పడిపోయాడు.

సైకిల్ ఎత్తిపెట్టడానికి ఇంటివైపు చూసి గాబరా పడ్డాను. నాకు నీసమెత్తు పరిచయం లేని వ్యక్తి మా వసారాలో కుర్చీమీద దర్జాగా కూర్చుని చింత కొమ్మలు నరికే దృశ్యాన్ని చూస్తున్నాడు. యాభై ఏళ్లకు పైబడ్డ వయస్సు. మనిషి పుష్టిగా, కుర్చీకి నిండుగా వున్నాడు. మల్లు పంచె మీద మల్లెపూవులాటి తెల్లటి చొక్కా వేసుకున్నాడు. జరీ అంచు కండువా పెద్దమనిషి తరహాగా మడతలు విప్పకుండా మెడ చుట్టూ వేసుకున్నాడు. మిసాల కొసలు తీవిగా రెపరెపలాడుతున్నాయి. ఆరిపోయి సగం రాలిన గంధపు తిలకం అతని భక్తిని చాటుతుందో సంపదను చాటుతుందో తట్టలేదు. అతని ఎదుట సైకిల్ ఎత్తిపెట్టడం నాకు నామోషీగా తోచింది. మెట్లకు అడ్డం లేకుండా పక్కా నడిపి స్టాండు వేశాను. అతన్ని ఏమని పలకరించాల తెలియక ఆవైపు ముఖం తిప్పకుండా ఇంట్లోకి నడిచాను. ఆ మనిషి నన్ను ఎగాదిగా చూసి చింత చెట్టువైపు చూపు తిప్పేశాడు. ఆ చెట్టును నరకడం మీద ఈ పెద్దమనిషి ఎందుకంత శ్రద్ధ చూపుతున్నాడో అర్థంకాలేదు. వంటిం



ట్లోకి తొంగిచూస్తే కప్పులోకి కాఫీ పడగడుతూ కనిపించింది సుశీల. నన్ను చూడగానే వచ్చేశారా.. అంది. కనిపించనే కన్పించడనుకున్న మొగుడు తానై వచ్చి కనబడితే ఎంత ఆనంద పడుతుందో అంత ఆనందంతో ఆమె నోటినుండి ఆ మాట వూడిపడింది నాకు గుర్తున్నంత వరకు నేను ఇంటినుండి బయులుదేరేముందు ఒక రానని బెదిరించలేదు.

"ఈయనే ఆ స్థలం కొన్నది" కాఫీ కప్పు మోసుకెళ్తూ రహస్యం చెప్పినట్లు నా చెవిదగ్గర ఊది వరండాలోకి దాటుకుంది. ఆమె వెనకాలే నేనూ బయటకొచ్చాను. సుశీల వినమ్రతగా వంగి అతనికి కాఫీ అందించే తీరు నాకు నవ్వు పుట్టించింది. ముక్కూ మొఖం తెలియని వారితో మంచి అనిపించుకోవటానికి ఆడవాళ్లు పడే తాపత్రయం నాకు వెకిలిగా వుంటుంది. ఆ మర్యాద, మంచితనం అయినవాళ్లకు చూపెడితే కొన్నివేల కుటుంబాలు కలతలు లేకుండా నడవగలవు.

"మా వారు" నావైపు చూపిస్తూ పరిచయం చేసింది.

"అంత స్వతంత్రంగా ఇంట్లో దూరుతుంటే అప్పుడే అనుకున్నా" దివ్యజ్ఞానిలా మొఖంపెట్టి కాఫీ చప్పరించాడు పెద్దమనిషి. ఆ మాట వినగానే నాకు తన్నాలనిపించింది. నా యింట్లో నా వరండాలో నా కుర్చీమీద కూర్చుని నా భార్య చేతికాఫీ తాగే పరాయివాడు నా ఇంట్లో నా స్వాతంత్ర్యాన్ని గూర్చి మెచ్చుకోవడ సహించరాని విషయం. స్వతంత్రించింది నేనా తనా అనే జ్ఞానం గూడా లేదా ఆ మనిషికి. నా కోసం మరో కుర్చీ బయటకేసి కాఫీ పట్రావటానికి వెళ్లింది మాఆవిడ.

"ధర ఎలా పడింది" మూగవానిలా

"ఆ ఏం ధరో లెండి. ముదనష్టపు స్థలాన్ని కోర్టుల్లో విడిపించటానికి తలప్రాణం తోకకొచ్చింది. మూడువేలకు కుదిరిన ధర ఖర్చులతో కలిపి అయిదు వేలు దాటింది" తాను ఎవరి చేతిలనో దగా పడినట్లు ఆ పెద్దమనిషి మాట్లాడుతుంటే నాకు ఒళ్లు జలదరించింది. ఆ పినలో పెరటు ఖరనై అయిదు వేలకు ఎక్కువలేదు. ఈయనకు అయిదువేలకు దొరికినా తృప్తిలేదు. దాదాపు రెండు లక్షల రూపాయల ఆదాయం ఇప్పటికే అతని చేతిలో వుంది

సుశీల నాకు కాఫీ పట్టుకొచ్చి సంభాషణలో గొంతు కలిపింది.

"నాలుగు రోజుల్లో పునాదులు తీస్తారట"

"ఏం జేయాలమ్మా ఈ బావనోళ్లు మన ఇష్టప్రకారం నడవనివ్వరు గదా వచ్చే నెల్లో శూన్యమాసముందట. తొందరగా మొదలెట్టమని ఇంట్లో వాళ్ల తొందర. ఉండటానికి ఇల్లు లేక పోతే తొందర పడాలి గాని ఉండే ఇల్లుగాక మరో పది వున్నాయ్. బాడుగలకు ఇచ్చివున్నాం. నిదానంగా చూద్దాంలేరా అంటే మా పెద్దోడు నొప్పుకోడు. వాడు మునిసిపాలిటీ సూపర్‌వైజర్. మునిసిపాలిటీ వాళ్ల పెద్దబజార్లో షాపులు కడుతున్నారట. ఆ పని ఈపని నొకే సారైతే చూసు కోటానికి సుళువుగా వుంటుందని వాడి తొందర. ఇక నాకు తప్పేదేముంది" తన అయిష్టం మీద భగవదేచ్ఛతో జరిగే పోరాటంలో నిర్వికారంగా పాలుపం చుకుంటున్న వేదాంతిలా వుంది అతని ముఖం. గీతోపదేశంలో తన్మయత్వం పొం దిన శిష్యురాలిలా వుంది గడపలో కూర్చున్న సుశీల.

ఎదురుగా తుంటలుతుంటలే మోపులు మోపులుగా సాగిపోతున్న చింతచెట్టును చూస్తే మొదట్లో జాలివేసింది. అంతలో ఓ ఆలోచన మెరుపులా నా జాలిని సంతోషంగా మార్చేసింది. ఈ రోజునుండి క్లబ్బులో కాస్సేపు ఆలస్యమైనా మా ఆవిడతో గొడవుండదు ఆ మూగజీవి చిత్రవధలో సుశీల పొందుతున్న ఆనందాన్ని నేను పంచుకున్నాను.

"నువ్వు ఇల్లుగట్టకుంటే నాకెందుకు, ఇంకోటి గట్టుకుంటే నాకెందుకు అంతంత గోతులు తీస్తే నా గోడలు కూలిపోవా హై పవర్ లౌడ్ స్పీకర్‌లా పేలిపోతున్న మంగమ్మ గొంతు విని కిటికీలో నుండి బయటకి చూశా. ఆమె బారినుం డి సులభంగా తప్పించుకున్న మగాడు మా వీధిలో లేడు. ఆమె ఎవరి మీద ఎక్కుబెట్టినా మిగతావారు దూరం నుండే వినోదిస్తారు తప్ప జోక్యం చేసుకోరు. మా పసారా మెట్లెక్కబోతున్న సుబ్బరామయ్యను అంటే ఖాళీ స్థలంలో ఇల్లు గడుతున్న పెద్దమనిషిని నిలేసింది మంగమ్మ. చింతచెట్టు కూలినప్పుడు మా ఆవిడ ఎంత మురిసిపోయిందో నాకిప్పుడంత సంతోషం కలిగింది. మా ఆవిడ మొగమాటాన్ని ఆసరా తీసుకుని ఈ పెద్దమనిషి మా ఇంటికి రెండు పూటలా కాఫీ ఖర్చు పెంచుతున్నాడు.

"నీ అనిటిగోడ కోసం నా పునాదులు నిలబెట్టుకోవాలా పోనమ్మా పెద్ద చెప్పొచ్చావ్" గదురుకున్నాడు సుబ్బరామయ్య. మంగమ్మ ఇంటి గోడకు మూరెడు దూరంలో తీస్తున్నారు పునాదులు.

"కొత్త గోడ కట్టడానికి నా దగ్గర తేరసొమ్ములేదు. నా గోడకేదన్నా అయితే నీ బొమ్మ వూడగొట్టకపోతే నా పేరు మంగమ్మ కాదు" శపథం చేసి వెళ్లిపోయింది మంగమ్మ. ఆమె మాటలు ఆనగింజకు గూడా జమగట్టలేదు సుబ్బరామయ్య. నింపాదిగా మెట్లెక్కి కుర్చీలో కూర్చున్నాడు. నాకు నిరాశ కలిగింది. మంగమ్మ అతన్ని అంత తొందరగా వదిలిపెడుతుందనుకోలేదు. మంగమ్మతో స్వయంగా పోట్లాడిన అనుభవం లేదు గాబట్టి ఆమె ఎందుకు వదిలేసిందో తెలుసుకోవడం నా చేతగాదు. బహుశా ఇది నాంది ప్రస్తావన గావచ్చు.

ఇంతసేపు సగం శరీరాన్ని తలుపు చాటున దాచి ఈ ఘట్టం చూస్తున్న మా ఆవిడ బయటపడి సుబ్బరామయ్యను పరామర్శించింది ఏమిటండీ గొడవ పడుతున్నారు.

"ఆ ఈ దేశంలో ఇవి మామూలే. ఏ పని చేయాలన్నా గిట్టని వాళ్లు పనాలక్ష మంది నసపని. మనపని మనం చేసుకుపోవాలి గాని\వీటిని తెచ్చి జేస్తే అరగజం కదల్లేం". ప్రతిపక్షాలు వాకౌట్ చేసినా పట్టించుకోకుండా బిల్లు పాస్ చేసే అధికార పార్టీ ధీమాతో సెలవిచ్చారాయన. ఇలాటి అదిరింపులు, బెదిరింపులను ఎన్ని సార్లో ఎదుర్కొన్న దిగంబరత్వం ఆయన

తీరులో కనిపించింది. స్థానిక మహిళా మండలిలో ఆయన పలుకుబడి ఉచ్ఛస్థాయిలో వుండటం ఆ ధీమా కు మూలకారణమేమో ననిపించింది.

స్థానిక మహిళా మండలి రిజిస్టర్ పొందిన సంస్థ గాకపోయినా మా వీధివరకు అతి శక్తివంతమైన పెంటగన్ లాంటిది. సాయంత్రపు నీడ వీధిలో పడింది మొదలు మగవాళ్లు ఇంటికి చేరేదాకా వీధి అరుగుల మీద కూర్చుని ఆడవాళ్లు ఆడుకునే ముచ్చట్లను ముద్దుగా మేం మహిళా మండలిగా పిలుస్తాం. ఆ సభ దయాదాక్షిణ్యాల మీదే మా వీధి మగవారి సంసారజీవితం ఆధారపడి వుంది గా బట్టి మా దృష్టిలో ఇది చాలా ప్రాముఖ్యత గల సంస్థ. సుబ్బరామయ్య మీద దండయాత్రకు మంగమ్మ ఈ మండలి అండదండలు పొందలేక పోయిందట. ఆమె పటుత్వంలో కనిపించిన బలహీనతకు కారణం ఇప్పుడర్థమయింది.

మంగమ్మ పేద కుటుంబీకురాలు. ఖాళీజాగాలో పునాదులు మొదలైనప్పటి నుండి ఆ ఇంటి ఆడవాళ్లకు మరుగు దొడ్డి లేకుండా పోయింది. మంగమ్మ కోపానికి అసలు కారణం తెలిసిన ఆడవాళ్ల సభ ఆమె పైకి కనబరిచే కారణాలను మద్దతు ప్రకటించలేదు.

"చూడు సుశీలమ్మా మన కొంపల్లో మనం సంసారం చేయాలా వద్దా మట్టంతా గుమ్మం ముందు ఎట్లా పోశారో చూడు" ఎదురింటి కనకమ్మ ఇటీవల మా ఆవిడతో ఫిర్యాదు చేస్తూండగా విన్నాను. ఖాళీ స్థలాన్ని పెంట దిబ్బగా వుపయోగించుకో లేని స్వార్థం కనకమ్మలో స్పష్టంగా వున్నా సుబ్బరామయ్య పలుకుబడి ఆడవాళ్లలో తరుగుతుండటానికి ఇది నిదర్శనంగా తోచింది. ఆవిడను నొప్పించకుండా సమాధానం చెప్పి పంపిందే గాని మా ఆవిడకు సుబ్బరామయ్యమీద సానుభూతి తగ్గలేదు.

"పునాదులు తీసేప్పుడు మట్టి అటో ఇటో పడకుండా వుంటుందా? ఇల్లు కట్టే అవసరం జీవితంలో ఎవరికైనా రావచ్చు. మనం కట్టేప్పుడు ఎవరైనా ఆ మాటంటే ఊరుకుంటామా ఎంత కుళ్ళుబోతుతనమో చూశారా" మనసులో మాట నాతో అంది. అంతలో మరో రణభేరి వినిపించి వీధివైపు చూశాం.

"మూడు కాసుల నా కొడకా తీరా వెనక్కి చెబుతూంటే దొర కొడుకులా నిలబడతావ్" ఏనుగంత ఎద్దులుగట్టిన బండి నొగలు మీద నిలబడి చేతిలో చిలకోల విదిలిస్తూ నిలబడ్డ రిక్షావాణ్ణి అదిలిస్తున్నాడు మోతుబరి.

సుబ్బరామయ్య పునాది మట్టి ఇరుగుపొరుగు వాళ్ల మీదేగాక వీధిలో స్థలాన్ని సగం వరకు ఆక్రమించింది. ఒక్కటొక్కటిగా దాటుకోవలసిందే తప్ప ఎదురెదురుగా ఏ రెండు శకటాలు దాటుకోలేవు. "ఈ రోడ్డు నీ బాబు సొమ్ముగాదు. నేను మున్సిపాలిటీకి పన్ను గడుతున్నా. నువ్వే ఎనక్కుతియ్యి నేను దాటుకుంటా" నిర్లక్ష్యంగా సవాలు విసిరాడు రిక్షాబిడ్డ.

పులిలా



సర్కస్‌లో పులిని ఆడించడానికి ఒక వ్యక్తి అవసరం అయింది. అందుకు రెండే రెండు దరఖాస్తులు వచ్చాయి. అందులోను ఒకటి అమ్మాయిదయితే రెండవది అబ్బాయిది కావడంతో ఇద్దరికీ ఒకేమారు పరీక్ష పెట్టాలని నిశ్చయించారు!ముందు అమ్మాయికి అవకాశం ఇచ్చారు. అమ్మాయి పులి బోనులోకి వెళ్ళి తలనిమరగానే అది కాళ్ళ దగ్గర కూర్చొని నాలుకతో ప్రేమగా యువతి కాళ్ళను నాకసాగింది.

సర్కస్ కంపెనీ అధికారులు యువకునితో నువ్వూ అలా చేయగలవా? అని అడిగారు.

యువకుడు "యస్ తప్పకుండా చేయగలను ముందా పులిని తొలగించండి" అన్నాడు.

వాదులాట క్రమంగా పెరిగింది. చట్టాలు, రోడ్డుమీద వారివారికుండే హక్కులు ధారాపాతంగా కురిసే బూతుల మధ్య చర్చించబడుతున్నాయి. మాట తీరులో తప్ప మనిషి స్వభావంలో అసెంబ్లీ చర్చల్లాగే ఉత్సాహంగా వుంది.

ఎద్దులబండి వెనక నిలిచిపోయిన లారీ విడతలు విడతలుగా హారన్ వాయిస్తూంది. ఇటువైపు రిక్షా వెనక నిలిచిపోయిన వొంటెద్దు బండి ఓనరు గోచి బిగించి రంగంలో దిగుతున్నాడు. ఇరువైపులా ఆగిపోయిన సైకిళ్లు విరామం లేకుండా రొద చేస్తున్నాయి. పది నిమిషాల్లో ఈ చివరి నుండి ఆ చివరి వరకు రోడ్డంతా బీభత్సంగా తయారయ్యింది. పరాయిదేశం మన సరిహద్దులను ఆక్రమించుకున్నప్పుడు జాతిరక్తంలో పొంగని ఉద్రేకం ఆ ఇరుకు సందును ముందుదాటే హక్కుకోసం పరవళ్లు తొక్కింది.

"ఇదేమిటోయ్ ఇంకా ఇక్కడే వున్నావ్. మా ఆవిడ అర్జంటుగా రమ్మని కబురంపలా" తలొంచుకొని పని చేసుకుంటుండగా మా వీధి హరినారాయణ గొంతు పలకరించింది.

"ఏమైంది" కంగారుపడి అడిగాను.

"నీ కొడుకు క్రిందబడి వొళ్లంతా హూనం చేసుకున్నాడు".

ఇక ఆఫీసులో ఉండబుద్ధి కాలేదు. అర్ధరోజు శెలవుపెట్టి ఇంటికి చేరాను. వీధి తలుపు తాళమేసి వుంది. సైకిల్‌ను అర్జంటుగా ఆస్పత్రివైపు నడిపించాను. వొళ్లంతా కట్లుకట్టిన నానీ గాడిని ఎత్తుకొని మా ఆవిడ అప్పుడే బయటికొస్తుంది. ఎడమకాలికి వేసిన ప్లాస్టర్ కట్టును బట్టి అది విరిగిందని అర్థం చేసుకున్నాను. నన్ను చూడగానే మా ఆవిడ కళ్లలో నీళ్లు తిరిగాయి. నేరం చేసిన దానిలా గిల్టీగా ఫీలవుతుంది.

ఎదురుగా వెళ్లి నానీని ఎత్తుకున్నాను. మత్తుమందు తాలూకు మైకంలో వాడు మెత్తగా నా భుజం మీద వాలిపోయాడు. ఆస్పత్రి కాంపౌండరుకు సైకిల్ అప్పగించి రిక్షాను పిలిచాను. సుశీల నిశ్శబ్దంగా రిక్షా ఎక్కి కూర్చుంది. నేను ప్రక్కనే కూర్చుని

వాసీని భుజంమీద వడుకోబెట్టుకు ్నను. రిక్షా కది లింది.

"ఏం జరిగింది" నా ప్రశ్నకు సుశీల పలకలేదు.పరధ్యానంగాఆలోచించుక ంటూ కూర్చుంది. ఇల్లు చేరినంతవరక మా మధ్యన సంభాషణ జరగలే దు.

ఇంటిదగ్గర రిక్షా దిగగానే ఇ ంగుపొ రుగులంతా చుట్టుకున్నారు. రక( కా ల సానుభూతులు పామభూతులు కురిపి ంచారు.

"పాడు ముండాకొడుకు వీధిల అడు గుబెట్టినవ్వట్నుండి అందరికీ అవ ాలే" కనకమ్మ దీవించింది. ఉలికిపడి ఆ మెవైపు చూశాను ఆమె ఎవరిని గురించి అం ఉందో అర్థంగాక.

"ఆ సుబ్బరామయ్య గాడు" వ ంగమ్మ వివరణ ఇచ్చింది.

"వాడి గోరీ కట్టుకోడానికి రాళ్లు తోలుకున్నాడా వీధి పిల్లలంతా వా( మీ దే గంతులేయడం. రవ్వలో తప్పిం( గాని లేకపోతే పిల్లాడేమైపోవునో" గోటి ) కొం డగా వేయాలని తాపత్రయ పడు తూంది కనకమ్మ.

సుశీల పెదవి కదపలేదు. ఇ ం కట్ట డానికి రాళ్లు తోలడం విడ్డూరం కా దు. రాళ్లగుట్ట మీద జేరి తాండవం యడం మనవాడి తప్పుగాని సుబ్బరామ య్య దెలా అవుతుంది సుశీల ఆలోచన ఇలా? వుందో మరోలా వుందోనాకు తెలీదు . ఇరుగుపొ రుగు వొక్కరొక్కరే వెళ్లిపోయార .

"అమ్మాయ్ సుశీలా" వీధి మెట్ల మీద సుబ్బరామయ్య గొంతు పలక ంచింది.

సుశీల పలకలేదు. మరో రెం ం సార్లు పిలిచినా జవాబివ్వలేదు. పైకొచ్చి ఇ ం ట్లోకి తొంగిచూశాడు

"అలా వున్నావేమమ్మా"

జవాబు లేదు. కట్లతో మం ం మీద పడున్న వాసీగాడు కనిపించాడు. ప్ర మా దం గ్రహించిన వాడల్లే గుటకలు ప్రి ంగుతూ వెనక్కు తగ్గాడు. మెల్లగా మె ట్ల ది గి వీధి లోకి జారుకున్నాడు. అంత బా ధలోనూ నాకెందుకో సంతోషం క లిగింది. వాసీగాడి గాయాలకు సుబ్బరామయ్యకు ఏ మాత్రం సంబంధం లేదని తెలిసినా ఆయ న మీద జాలికలగదలేదు, సంతోషం కలి గింది.

# సురభిళ కాంతి

పెను నిద్దుర వ్రేల్చిన
చీకటి తెరలను
చీల్చినది ఉదయం
ఆశల సుమ సదనంలో
కన్నుల తెరపించినది ఉదయం

రాత్రి వంటి గతంలో
సంభ్రమ చేతస్కంగా
కంపించినది దేహం
సంప్రదాయ భారంతో
సొమ్మసిలిన సందేహం
తలలపై హటాత్
సంభశిత దారుణంగా
ఆచ్ఛాదిత కాలమేఘాల క్రోధం
దశదిశలా
క్షుటలు పన్నుతూన్న క్రౌర్యం
ఊహాతీత కారణాల విషకార్పణ్యం

కాంతి భవన ద్వారంలో
విషమదృక్కులలతోరణం
పతిత తమోయవనికలో
విదళిత పలితపత్రకనీనికలు

ఎవడువాడు?
కర్కశ శరముల నెక్కుపెట్టు
నీచుడు; మారీచుడు!
ముళ్లపొదల మాటునుంచి
మానవ విద్వేషాల
గ్రద్ద చూపు మరీచికలు!
పొంచి పొంచి
నిరీక్షించు జిఘాంసువులు..
విషఝుంఝులు
ప్రసరించె రక్తపిపాసువులు..

అలనాటి క్రౌంచమిధునాన్ని
కూల్చిన నిషాదునకు
అభినవ వారసుడీ
నాగరిక భిల్లుడు!
అమృతం కలశం కాంతిని
కాలెత్తి తన్ని చూస్తున్న
దుర్మార్గని శాచరాధముడు!
గుండెల్లో
విషనాగుల్ని దాచుకొన్న
దుష్టుడు; ఎవరానికృష్టుడు!

మంటల్లో చిక్కుకొన్న
లేడికూన మానవత్వం—
పల్చని ఉలిపొర తెరలనుంచి
చల్లని ఆశాకిరణాంకురాలు
అన్వేషించే భయకంపిత!
పురిటిగదికీ
చరమ సమాధికీ
నడుమ—విషనాగుల బుసలు
కలల మిణుగురులను
కంటక గుహాంతర
విషాదాలకు తరిమే
వంచనా ప్రయత్నాలు..
కుటిల జటిల
ధ్వాంతాలను తోత్తెచ్చే
దారుణ రాక్షస క్రతువులు..
గర్వాంధకారంలో
విహరించే గంధర్వాకారులు
చెరబట్టిన కాంతికి
విముక్తి కల్పించినదీనిశాంతం!
పెను నిద్దుర వ్రేల్చిన
చీకటి తెరలను
చీల్చిన
దీప్రభాతం!
ఆశలసుమసదనంలో
సురభిళ కాంతుల
సమకూర్చినది ఉదయం.

—సోమసుందర్